కథ

నేనున్నానే నాన్నా!

చిన్నోడికి యాక్సిడెంట్ జరిగిందని తెలియగానే శంకరం, భార్య బెంబేలెత్తుతూ బయలుదేరారు.

ఉదయం కూడా ముద్దుపెట్టి స్కూల్‌కి బయలుదేరిన పన్నెండేళ్ళ తమ కొడుకు ఇప్పుడు చావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంటే వారికి చేతులూ కాళ్ళూ ఆడటం లేదు. రక్తం చాలా పోయిందిట. తమ రక్తమే కదా.

దారిలో అతని భార్య ఏడుస్తూనే ఉంది. తల్లిప్రేమ కన్నీరైతే కాలవ కట్టినా ఆగదు.

శంకరం కళ్ళూ చెమ్మగిల్లినా యి. అతను తలవని దేవుడు లేడు. గుర్తొచ్చిన ప్రతి దేవుడికీ మనసులో దండాలు పెడుతూనే ఉన్నాడు. శ్రీశైలం, మంగళగిరి, షిరిడీ, తిరుపతి- ఎన్నెన్నో మొక్కులూ, దారిలో ఏదైనా గుడి కనిపిస్తే చాలు ఆటోలోంచే దండాలు.

ఆస్పత్రిలో కుర్రవాడి పరిస్థితి దారుణంగా ఉంది. తలపై పెద్దగాయం. స్కూలునుంచి వస్తుండగా ఆటో గుద్దిందట. వాడు, ప్రక్కింటి రాఘవ కొడుకూ ఇద్దరూ కలిసే వస్తారు రోజూ. అయినా తన కొడుకునే గుద్దిందా ఆటో అదేంటో తనకు అర్థం కాదు. చిన్నప్పట్నుంచీ చూస్తున్నాడు. రాఘవ ఏనాడూ దేవుడికి చిన్న దండమైనా పెట్టిన పాపాన పోలేదు. అయినా వాడు, వాడి కొడుకులే అదృష్టవంతులు. దేవుడిని నమ్మిన తనకు మాత్రం ఎప్పుడూ ఊహించని ప్రమాదాలు, కష్టాలే.

డాక్టరుగారొచ్చి ''పరిస్థితి సీరియస్‌గానే ఉందనుకోండి, కానీ సిటీలో పెద్ద డాక్టరుగారికి కబురు పెట్టాము. ఆయన ఎంత త్వరగా వస్తే అంత మంచిది'' అన్నాడు.

శంకరం రుద్ధమైన కంఠంతో ''ఇక్కడి డాక్టర్లు ఆపరేషన్ చేయలేరా డాక్టర్?' అన్నాడు.

''చేయొచ్చు. కానీ...'' లా చెప్పాలో తెలీనట్లు తడబడి, ''లోపల గాలి, దుమ్ము వెళ్లింది. స్పెషలిస్ట్ ఉంటే మంచిదని మా అభిప్రాయం'' అన్నాడు.

''మరి..మరి.. ఖర్చు?''

''చెప్పలేం. పదిహేను వేలదాకా అవ్వొచ్చు'' ఆయన అక్కడనుంచి కదుల్తూ అన్నాడు. ''వీలైనంత త్వరగా తీసుకురండి.'

ఆయన వెళ్లిపోయాడు.

అతడు శిలలా నిలబడ్డాడు.

పదిహేను వేలంటే ఎక్కడనుంచి తేవాలి? ఊరంతా తిరిగి అప్పో సప్పో చేయాలన్నా టైమ్ కూడా ఎక్కువ లేదు. ఓ రెండుగంటల్లో సంపాదించాలి. ఎలా?

అతడు భార్యను అక్కడ కూర్చోబెట్టి బయటకు పరిగెత్తాడు.

★ ★ ★

గంట గడిచేసరికి రెండువేలు పోగయ్యాయి. ఇంట్లో వున్న మూడొందలు, బ్యాంకునుంచి హడావుడిగా డ్రాచేసి తెచ్చిన పదమూడొందలూ, ఇంటి ఓనరు అప్పుగా ఇచ్చిన నాలుగొందలూ కలిసి రెండువేలయ్యాయి.

ఇక్కడ్నించి పదమూడు వేలు ఎలా సంపాదించాలి? ఇరుగు పొరుగువాళ్లని చూస్తూ చూస్తూ తను అడగలేడు. నెలాఖరు రోజులు. తను అడిగినా ఇవ్వడానికి వాళ్లదగ్గర డబ్బులు వుండవని తెలుసు.

మరి ఎలా వస్తాయి డబ్బులు? అతడిని నిస్సహాయత ఆవరించింది.

నిస్సహాయంగా, రోడ్డుమీద నడుస్తుండగా రాఘవ స్కూటర్‌మీద ఎదురయ్యాడు.

తనను చూడగానే బండిని ఆపి ''యాక్సిడెంట్ అయ్యిందిట కదరా అబ్బాయికి'' అన్నాడు. అతని గొంతులో సానుభూతి పలికింది.

శంకరం తలూపాడు.

''మరి...''

''ఇంకా పదమూడు వేలు కావాల్రా'' అన్నాడు బాధగా.

అతడు బండి స్టార్ట్ చేస్తూ ప్రయత్నిస్తాను అన్నట్టు ''ఏం హాస్పిటల్ అది?'' అన్నాడు.

''కరుణా హాస్పిటల్''

''నేను వస్తాన్లే'' అంటూ బండిమీద వెళ్లిపోయాడు.

వెళుతున్న రాఘవని చూస్తోంటే అతడికి ఈర్ష్య కలిగింది. వాడు స్కూటరు కూడా సంపాదించాడు. ఇన్ని కష్టాలు తన తలకు రాసిన ఆ దేవుడు, కొడుకు చావుబ్రతుకుల మధ్య ఉన్నప్పుడు తాకట్టు పెట్టడానికి కనీసం ఒక టీవీనయినా ఇవ్వలేదనిపించింది.

ఆ తరువాత అతడు ఇంకో నాలుగిళ్ళు తిరిగాడు కానీ లాభం లేకపోయింది. ఎక్కడా డబ్బు దొరకలేదు. ఇద్దరు మార్వాడీల దగ్గరకీ, ఆఫీస్ కొలీగ్స్ దగ్గరకీ, తెలిసిన దూరపుబంధువు దగ్గరకీ, తన ఆఫీసరుగారి దగ్గరకీ, ఆఖరుకి బస్టాప్ పరిచయం మాత్రమే ఉన్నవాళ్ళ దగ్గరకు కూడా వెళ్లి అడిగేడు. ఆఫీసరుగారు నాలుగువేలు ఇచ్చాడు. ఇంకెవరి దగ్గరా డబ్బులేదు. ఉన్నా ఇవ్వలేదు.

ఆరువేలు పట్టుకుని అగమ్యంగా రోడ్డుమీద నడుస్తుండగా వెంకటేశ్వర ఆలయం కనిపించింది.

చిన్నప్పుడు తన అమ్మ చెబ్తుండేది. 'ఒరేయ్ శంకరం! నేను బ్రతికినన్నాళ్ళు బ్రతికి పోతాను. నా తరువాత నీ కష్టం సుఖం చెప్పుకోడానికి భార్య ఉంటే చాలదురా, ఒక అమ్మకావాలి. ఆ అమ్మ దేవుడేరా నా తండ్రీ' అంటుండేది. అప్పట్నుంచి అతడు దేవుడినే నమ్ముతూ వచ్చాడు. కష్టాల్లో, సుఖాల్లో ఆయనను తలుస్తూనే ఉన్నాడు. తను దేవుడిని ఎంత పూజిస్తున్నా, ఎంత అమ్మలా భావిస్తున్నా, ఆయన మాత్రం తనకు అన్యాయం చేస్తూనే ఉన్నాడు.

కంటినుండి జారిన రెండు కన్నీటి చుక్కలతో పాటు ఉక్రోషమూ వచ్చింది.

'అమ్మా నీ మనవడి కోసం ఇంకో పదివేలు నువ్వు ప్రసాదించలేవా?' అని తన తల్లిని అడగలేడా? శంకరం కన్నీళ్ళు తుడుచుకుని లోపలకు ప్రవేశించాడు.

★ ★ ★

''స్వామీ! చూశావా ఏమయిందో? నా కొడుకు ఆయువుని నేను అందుకోలేని మెట్టు మీద ఎక్కించి ఉంచావ్. ఆ మెట్టు ఖరీదు తొమ్మిది వేలు. చిన్నప్పటినుంచీ నిన్ను చూడకుండా ఒక్కరోజైనా ఏ పనైనా ప్రారంభించానా? నీకు నైవేద్యం పెట్టకుండా ఒక్కపూటైనా భోజనం చేశానా? నిన్ను తలవకుండా ఒక్క గంటయినా ఇంతవరకు గడిపానా? చాలామంది నిన్ను కష్టాల్లో మాత్రమే గుర్తుచేసుకుంటే, నేను మాత్రం ఎప్పుడూ నిన్ను స్మరిస్తూనే ఉన్నానే. ఆఖరుకి వందరూపాయలు ఇంక్రిమెంటు వచ్చిందని కాలినడకన నీ కొండ ఎక్కివచ్చానే, మరి నువ్వేం చేస్తున్నావు స్వామీ? పన్నెండేళ్ల పిల్లవాడిని ప్రాణాపాయంలోకి నెట్టివేసి ఆనందంగా హారతులు అందుకుంటున్నావు. ఇది నీకు న్యాయంగా కనిపిస్తోందా?

నేను నిన్ను ఏనాడైనా పెద్ద పెద్ద కోరికలు కోరానా? అయ్యో వాడు బాగుపడిపోతున్నాడని ఎవరిని చూసయినా ఏడ్చానా? మరొకరికి నుదుట రాసిపెట్టిన అదృష్టాన్ని చూసి, నా దురదృష్టాన్ని తలచుకుని బాధపడ్డానుగానీ ఏనాడైనా, 'వాడు



నాశనమైపోవాలి, నా ుటుంబం మాత్రమే బాగుపడాలి' ం అనుకున్నానా? ఆఖరికి నేను, నా ుటుంబం ఉండటానికి సరిపోయేంత ంత ఇల్లు కట్టుకునేలా చూడమని క ుకున్నాను కానీ పెద్ద బంగళా, కారు, న ర్లు, ఇంటి ముందు తోట... ఇవన్నీ ఏ డైనా నాకు ఇమ్మని నిన్ను అడిగానా? నాడూ నా కష్టాన్ని మించిన ప్రతిఫలా ్ ఆశించ లేదు. ఎప్పుడూ ఎవరి వినా నాన్ని కోర లేదు. నాకు తెలిసీ క్షమించ ని నేరాలు నేను ఇంతవరకూ చేయ దు. మరి ఎందుకు నన్నిలా ఇన్ని బాధ ు పెడుతున్నావ్? ఎందుకు ఇలా శిక్షిస్త ్నావ్?

ఆభం శుభం తెలియని పన్నెండేళ్ళ కుర్రవాడు, వేంకటరమణ అంటూ భక్తిగా నీపేరే పెట్టానే! పాల ుగ్గలవాడు, వాడిని చంపాలనే ఆలోచన నీ ు ఎందుకు వచ్చింది స్వామీ? రక్తం కారి యి ఎర్రగా తడిసిపోయిన వాడి జుట్టుని చూస్తోంటే నీకు తలనీలాలు అర్పించి సందర్భం గుర్తురావడం లేదా?

రాదు. నాకు తెలుసు. ందుకంటే నువ్వు దేవుడివి. ఎవరిని ఏ చేయాలని పిస్తే అది చేస్తావు. సర్వాధిక ం నీ చేతిలోనే ఉందికదా! నిరతమూ న్నే కాలిచే వాళ్ళని చంపేస్తావు. కలలో ాడా నిన్ను తలవని రాఘవ లాంటివాళ్ళకి అద ష్టం రాసిపెడతావు. అంతా నీ యిష్టం.

నా కొడుకు లాంటివా ని బ్రతికిస్తే నీకేం, చంపేస్తే నీకేం? నిన్నే నమ్మిన కాలాంటివాళ్ళు కన్నీటిపాలైతే నీకేం. నీ అభిషేక ూ ఆగవు, నీ హారతులూ ఆగవు, నీ అర్చనలు ఆగవు, నైవేద్యాలూ ఆగవు. నీ పండగలు, పా ాయణాలూ... ఏవీ ఆగవు. ఎవరి గుండె ఆగి ే మటుకు నీకేం? సుఖంగా వుంటావు.

ఇంత నిర్దయుడివి. నీ గ ుడి మాత్రమే కాదు, నువ్వే పెద్ద బండరాయివి. ా బాధను పట్టించుకుని నా కొడుకుని బ్రతికిం లేని రోజున బండరాయిలా నువ్వెందుకు?

పగిలిపో. ముక్కలు చెక్ లయిపో, సర్వనాశన మైపో:

నాకు మాత్రం కనిపించ ు. తస్మాత్ జాగ్రత్త. కనిపించావో ఉండనీయన . ఇంకెప్పుడూ నీ ముఖం నాకు చూపించకు.'

అంతవరకూ నేలమీద ూలబడి మౌనంగా దేవుడి వైపు చూస్తూ మనస తో మాట్లాడుకుం

ుున్న శంకరం ఇక అ ు చూడటం తనకు అసహ్యమైనట్లు అట్నుంచి ల తిప్పేసుకున్నాడు. అసలక్కడ కూర్చోవడమే ి పరమనిపించింది.

దిగ్గున లే బయటకు వచ్చేశాడు. బయట రోడ్డుమీదకు వచ్చాక అతడి ప్రక్కనే బండి ఆగింది.

రాఘవ.

అపాలజిటిక్‌గా చూసి, ''సారీరా, ఎక్కడా డబ్బు దొరకలేదు. నాదగ్గర ఉన్నవి ఇవే. తీసుకో'' అంటూ వెయ్యి రూపాయలు చేతిలో పెట్టాడు.

వెనక్కి తిరిగి గుడివైపు చూశాడు శంకరం. అదే నిర్ణయం. మండపంలోను, ధ్వజస్తంభంలోనూ, గోపురంలోనూ, ఎందులోనూ దైవత్వం లేదు. అంతా రాక్షసత్వం. అంతకాలం నమ్మిన దేవుడు, రాక్షసుడిలాగానే కనిపించాడు.

విసురుగా తల తిప్పేసుకుని 'ఛీ!' అన్నాడు.

★ ★ ★

ఆస్పత్రికెళ్లేసరికి భార్య కంగారుగా ఎదురొచ్చి ''ఏమయిందండీ? డబ్బు తెచ్చారా?'' అంది. అతడు సమాధానమివ్వబోయేలోపే, డాక్టరు అతన్ని సమీపించి ''పెద్ద డాక్టరు వచ్చారు మరి... డబ్బు సిద్ధమయిందా?'' అన్నాడు.

అతడు నిస్సహాయుడై, తల అడ్డంగా ఊపాడు. ''అతి కష్టంమీద ఏడువేలు దొరికాయి డాక్టర్''

''ఏడువేలా, ఎలా సరిపోతాయ్?''

''మీరే ఏదయినా దయ చూడాలి డాక్టర్! ఉన్నఫళాన పదిహేనువేలు తేవడం ఒక మధ్యతరగతివాడికి...''

''చూడండీ! మేమిలాంటి కేసులు కొన్నిసార్లు చూస్తుంటాం. వాళ్ళలో తొంభై శాతం మంది మధ్యతరగతివాళ్ళే. వచ్చిన ప్రతివాళ్ళకీ దయచూస్తోంటే మా పరిస్థితి దయనీయమైపోతుంది'' అన్నాడు ఫ్రాంక్‌గా.

అతడు మాట్లాడలేదు. అతని భార్య ఏడుస్తూ ''మరి ఎలా డాక్టర్?'' అంది.

పి.వి.రామకృష్ణ

''అది మీరు చూసుకోవలసిన వి యం''

ఇంతలో ఒక నర్సు హడా డిగా వచ్చి ''డాక్టర్! మీరడిగిన 'ఒ' గ్రూప్ బ్ల మనదగ్గర లేదు. బ్లడ్ బ్యాంక్‌లోనూ స్టాక్ లేద ు'' అంది. ఆమె మాట పూర్తికాకముందే ఒ పెద్దాయన పరుగుమీద అక్కడకు వచ్చాడు. ఆం న సూటు, బూటుల మీద ఉన్నా ఒళ్ళు వణక ం స్పష్టంగా తెల్సిపోయింది. డాక్టర్ చెం ర్యపట్టుకుని ''డోనర్స్ ఎవరూ లేరా డాక్టర్?'' అ ్నడు.

ప్రక్కనుంచి శంకరం చప్పున ' నేనున్నాను'' అన్నాడు. వారిద్దరూ అతనివైపు తిరి రు. అతడు రెండడుగులు ముందుకు వేసి, ''నా 'ఒ' గ్రూపు బ్లడ్ డాక్టర్! నా రక్తం టెస్ట్ చేయండి అన్నాడు.

డాక్టర్ ఆలస్యం చేయలేదు. న ర్సును పిలిచి ''ఈయన బ్లడ్ శాంపిల్స్ తీసుకోం '' అని పుర మాయించాడు.

ఇంతలో ''కానీ ఒక్క షరతు'' న్న శంకరం కంఠం వినిపించింది.

పెద్దాయన ముందుకు వచ్చి ' ప్లీజ్! ఎంత డబ్బు కావాలన్నా ఇస్తాను. ఆలస్యం మాత్రం చేయ కండి.

ప్లీజ్...'' అన్నాడు.

★ ★ ★

రాత్రి దయ్యింది.

ఆస్పత్రి బల్లమీద కూర్చున్న శంకరం మూడ వసారి నుద్దుగా తూలాడు. అతని భార్య అతని కాలుమీద తలపెట్టుకుని పడుకుని ఉంది. ఆమె ఏడుస్తూ ఏడుస్తూ ఎప్పుడో నిద్రలోకి జారుకుని ఉంటుంది.

లోపల కుర్రవాడికి ఆపరేషన్ జరుగుతోంది. ఇంకో అరగంటలోనో, గంటలోనో పూర్త వ్వొచ్చు. అతని కన్నులు మెల్లిగా మూతపడ్డాయి. దాంతో అతన్ని ఆవరించి ఉన్న మత్తుకి ద్వారం తెరిచినట్లయి, కొద్ది క్షణాల్లోనే నిద్రపట్టేసింది.

ఆ నిద్రలో ఒక అద్భుత రూపం సాక్షాత్కరించింది.

★ ★ ★

''నాయనా శంకరం! నేనెవరో నీకు తెలుసు. నిన్నటిదాకా నన్ను పూజించి, ప్రేమించి, నమ్మిన వాడివి. ఇకాళ నన్ను తిట్టినా నేను బాధపడను. పిల్లలు తెలీక చేసే తప్పులను ఏ తల్లి అయినా క్షమిస్తుంది. నిన్ను నేనూ అలాగే క్షమిస్తాను.

నన్ను నువ్వు బండరాయి అన్నావురా. ఎంత బాధనిపించిందో. నన్ను పగిలిపోమన్నావు. ముక్కలై సర్వనాశనమై పొమ్మన్నావు. నువ్వు కన్నప్పలా వచ్చి చూస్తే కనిపించేవి కన్నుల నుండి కారిన వెచ్చని కన్నీళ్ళు.

చాలామంది నన్ను కష్టాల్లో రమ్మంటారు. వచ్చి కాపాడమంటారు. నువ్వూ నన్ను కాపాడమన్నావ్. కానీ నేను కాపాడేలోగా తొందరపడి



నన్ను అన్నేసి మాటలు అనే శావ్. అందుకనే నేనెప్పుడూ చెబుతూ ఉంటాను. సహనం ఉండాలిరా.

దేవుడా నన్ను రక్షించు అనగానే వస్తాను. కానీ తలమీద కిరీటం, బంగారు భుజకీర్తులు, ఒక చేతికి శంఖం, ఇంకో చేతికి చక్రం, ఇంకా గదా, కత్తి... ఇవన్నీ పట్టుకుని దివ్యపురుషుడిలా ఏమీ రుగా ప్రత్యక్షమవుతాననుకున్నావా? కాదు, ఒక మనిషిలా వస్తాను.

దేవుడు రాలేదు, నన్ను నా బిడ్డను అన్యాయం చేసేసాడు అంటూ విలపించావే, సిటీ నుంచి వచ్చిన డాక్టరు, చివరిక్షణంలో డబ్బు సహాయం చేసిన ఆ పెద్దాయన, ఇంటి ఓనరు, మీ ఆఫీసరు, రాఘవ... వీళ్ళందరిగానూ వచ్చి నేను కాపాడలేదా? వారిలో నన్ను నువ్వు గుర్తించలేదా? అది నా తప్పంటావా? అందుకనే చెప్పాను వేదాలలో మనిషే దేవుడని!

రాఘవ అంటే గుర్తొచ్చింది. వాడు నన్ను పూజించకపోయినా వాడికే నేను అదృష్టం రాశానని అన్నావు. తప్పురా. ఒక తల్లి తనను పూజించిన బిడ్డకు ఎక్కువన్నం, పూజించని బిడ్డకు తక్కువ అన్నం పెట్టదు. ఆ తల్లి దృష్టిలో అంతా సమానులే. మరి అదృష్ట దురదృష్టాలు ఎందుకు రాస్తా నంటావా?

ఇద్దరు కొడుకులు మిఠాయి కోసం కొట్టుకున్నారు. వారిలో ఒకడు ఇంకొకడిని గాయపరిచాడు. దెబ్బ తగిలినవాడు ఏడుస్తున్నాడు. ఏ తల్లి అయినా వాడి ఏడుపు ఆపి ఓదార్చడానికి ఆ మిఠాయిని వాడికే ఇస్తుందిరా. అన్యాయించుకో జీవితానికి. మనం చేసిన కర్మమీదే ఆధారపడి వుంటుంది మన అదృష్టం.

అన్నట్టు ఇంకోమాట. నేనెప్పుడూ పూజలూ, వ్రతాలూ కోరలేదు. వందరూపాయలు ఇంక్రిమెంటు వస్తే కాలినడకన నా గుడికి ఎక్కి రమ్మనలేదు. తోటివాడికి సహాయం చేయమన్నాను. నువ్వు నన్ను ఇంతకాలంగా పూజిస్తున్నానన్నావ్. రాఘవ నావైపు కలలో కూడా చూడలేదన్నావ్. కానీ వాడు ఏనాడూ నన్ను పగిలిపొమ్మనలేదురా. ఎప్పుడూ సర్వనాశనమైపొమ్మనలేదు. అంతెందుకు? చిరాకు పుట్టి ముఖంమీద 'ఛీ!' అనలేదు. నీ కొడుకుని బ్రతికించకపోతే నన్ను నువ్వు చంపేస్తానన్నావురా నాన్నా. ఎంత బాధిపడి వుంటానో ఊహించుకో! నీకేం కావాలో, ఏం ఇవ్వాలో నిన్ను సృష్టించిన నాకు తెలీదా? నీ కొడుకుకి ఏం ఇవ్వాలో నువ్వు చూసుకుంటావు, అది నీకు తెలుసు. అలాగే నా పిల్లలైన మీకు ఏం ఇవ్వాలో నాకు తెలీదా? నన్ను నువ్వు తిట్టినందుకు రక్షించడం లేదు. తిట్టకపోయినా రక్షించేవాడిని. వెళ్ళు. నీ కొడుకు బ్రతికాడు. వెళ్లి వాడిని ముద్దు పెట్టుకో. ముద్దుపెట్టుకుంటూ ఒక్కసారి... నాపేరు పేట్టానన్నావుగా... ఒక్కసారి వేంకటరమణా అంటూ ముద్దుపెట్టుకో. నువ్వు నన్ను తిట్టిన తిట్లన్నీ మరచిపోతాను. నువ్వు పెట్టే ఆ ముద్దుకి చిన్నపిల్లాడిలా నవ్వుతాను. ఆనందిస్తాను. పరవశిస్తాను.

మరి ఉంటానురా నాన్నా''

ఆయన అదృశ్యమైపోయాడు.

★